ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు

రైతులతో సమావేశమైన కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

ముత్తారం, మార్చి 21: ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చవని, రైతులు ఈ పంట సాగుపై దృష్టి సారించాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ సూచించారు. మండల కేంద్రంలో ఆయిల్ పామ్ వ్యవసాయ క్షేత్రాలను కలెక్టర్ గురువారం సందర్శించారు. రైతులు కల్యాణపు రాజమల్లు, సుదాటి సంపత్ రావు, దేవరనేని లింగారావు, శ్రీధర్ రావు ఆయిల్ పామ్ పంటలో వేసిన అంతర పంటలు మిర్చి, కర్బుజా సాగును పరిశీలించారు. సాగు వివరాలు రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఉద్యానశాఖ అధికారులకు సూచించారు . వ్యవసాయ క్షేత్రం వద్ద రైతులతో పాటు రెండు గంటల పాటు నేలపై కూర్చొని చర్చాగోష్టి నిర్వహించారు. రైతుల నుంచి వచ్చిన సమస్యలపై హార్టికల్చర్ అధికారులు ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకొని వారికి వాట్సప్ గ్రూపుల ద్వారా పరిష్కార మార్గాలు సూచించాలన్నారు. ఆయిల్ పామ్ సాగులో ముందున్న రైతు కల్యాణపు రాజమల్లును కలెక్టర్ సన్మానించారు.

కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు

మానేరు నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్నారని మాజీ జడ్పీటీసీ నాగినేని జగన్మోహన్ రావు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కలెక్టర్ ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు ఆదేశాలు జారీ చేశారు. త్వరలో కలెక్టరేట్‌లో టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేస్తామని, ఎప్పటికప్పుడు సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్‌కు తెలియజేయాల్సిన బాధ్యత ప్రజలకూడా తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఏడీఏ ఆదిరెడ్డి, జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్మోహన్ రెడ్డి, ఏవో శ్రీకాంత్, హార్టికల్చర్ అధికారి శ్రీకాంత్, తహసీల్దార్ సుమన్, ఆర్ ఐ శ్రీధర్, ఏఈవో శ్రీలేఖ, హార్టికల్చర్ ఏఈవో ప్రీతం, వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్ రావు , బొల్నేని బుచ్చం రావు, తాటిపాముల శంకర్, నాంసాని సమ్మయ్య, సుదాటి సంపత్ రావు, గాదం శ్రీనివాస్, పప్పు చంద్రమౌళి, చల్ల సమ్మయ్య పాల్గొన్నారు.

జడ్పీ చైర్మన్, దాసరిని కలిసిన ఉష

జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న దాసరి ఉష

పెద్దపల్లి/మంథని, మార్చి21: ఇటీవల బీఆర్ఎస్‌లో చేరిన దాసరి ఉష గురువారం జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని గురువారం మర్యాదపూర్వంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఆమెకు వారు శుభాకాంక్షలు తెలిపారు. ప్లామెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యగా పని చేయాలని వారు సూచించారు. ఆమె వెంట బండ నిఖిల్, దొడ్డి అశోక్, బీరం రవి, అముదల అరుణ ఉన్నారు.

నేడు బీఆర్ఎస్ మండల సమావేశం

జూలపల్లి, మార్చి 21: జూలపల్లిలో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు బీఆర్ఎస్ మండల సమావేశం నిర్వహించనున్నామని ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి తెలిపారు. పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి హాజరవుతున్నారని పేర్కొన్నారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరుకావాలని కోరారు.

ఎలిగేడు, మార్చి 21: ఎలిగేడులోని మధుర ఫంక్షన్ హాల్‌లో మధ్యాహ్నం 2 గంటలకు బీఆర్ఎస్ సమావేశం ఉంటుందని పార్టీ నాయకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, CHEKKABANDI APARNA, R/o. 2-75, Renikunta, Thimmapur, Karimnagar, TS. Changed My Name as CHEKKABANDI SUMALATHA, W/o. Devender Reddy.
NT-328433

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

మానేరుపై ఇసుక రవాణాకు గ్రీన్‌సిగ్నల్

పెద్దపల్లి, మార్చి 21(నమస్తే తెలంగాణ): జిల్లాలోని మానేరు నదిపై గల క్వారీల నుంచి ఇసుక రవాణాకు సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కేసీఆర్ సర్కారు 19 చెక్ డ్యాంలను నిర్మించతలపెట్టి, వాటి బ్యాక్ ఏరియాల్లోని ఇసుక నిల్వలను వెలికితీసేందుకు టీఎస్ ఎండీసీ ఆధ్వర్యంలో క్వారీలకు 2022లో టెండర్లు పిలిచింది. దీంతో జిల్లాలోని మానేరు నదిపై సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి, నీరుకుల్ల, గట్టెపల్లి 1,2, కదంబాపూర్, తొగర్రాయి, ముత్తారం మండలం ఓడేడు, అడవిశ్రీరాంపూర్, మంథని మండలం గోపాల్‌పూర్, చిన్నఓదాల, ఓదెల మండలం గుండ్లపల్లి, కనగర్తి, మడక, పొత్కపల్లి, రూప్‌నారాయణ్‌పేట్, ఇందుర్తి, గుంపుల, కాల్వశ్రీరాంపూర్ మండలంలోని కిష్టంపేట, మొట్లపల్లి, హుస్సేన్‌మియా వాగుపై చిన్నరాత్‌పల్లి, శ్రీరాంపూర్, మంగపేట, మడిపల్లి ఇసుక క్వారీలను కమర్షియల్‌గా ప్రారంభించారు. అయితే

ఓదెల మండలం గుండ్లపల్లి వద్ద ఇసుక లోడింగ్ (ఫైల్)

గడువు గత 2023డిసెంబర్ 31వరకు పూర్తయింది. దీంతో 21 క్వారీల్లో తవ్వకాలు నిలిచిపోయాయి. ప్రభుత్వ సూచన మేరకు ఈ నెల 7న పెద్దపల్లి డిస్ట్రిక్ట్ లెవల్ సాండ్ కమిటీ(డీఎల్ఎస్సీ) సమావేశమై మానేరు ఇసుక క్వారీల్లో ఇంకా 50-60లక్షల క్యూబిక్ మీటర్ల వరకు ఇసుక నిల్వలు ఉన్నాయని నివేదించారు. గతంలోని క్వారీలన్నింటికీ తిరిగి పొడిగించాలని నిర్దేశించారు. ఇందులో నీరుకుల్లలో ఇసుక

19 ఇసుక లీచ్‌ల గడువు
- **పొడిగించాలని సర్కారుకు నివేదిక**
- **గతంలోని 21 క్వారీల్లోని మిగిలిన ఇసుక వెలికితీత**

నిల్వలు లేకపోవడంతో 18క్వారీలు పునః ప్రారంభం కానున్నాయి.

డంప్ క్వారీలకు తగ్గనున్న భారం..

ఇసుక క్వారీల్లో మానేరు నుంచి ఇసుక తీతను నిలిపివేయగా క్వారీల వద్ద డంపు యార్డుల్లో స్టాక్‌గా ఉన్న ఇసుకకు రద్దీ పెరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా లారీలు, టిప్పర్లన్నీ ఈ క్వారీలకు క్యూకట్టాయి. ప్రభుత్వం తాజాగా 18 క్వారీల అనుమతులు పొడిగించడంతో డంప్ యార్డుల్లో స్టాక్ ఉన్న క్వారీలు చిన్నఓదాల, అడవిశ్రీరాంపూర్, ముత్తారం, ఓడేడ్, గోపాల్‌పూర్, అడవిసోమన్‌పల్లి క్వారీలకు భారం తగ్గనున్నది.

మాధవరావును పరామర్శిస్తు చందర్,ఉష

'మాధవరావుకు అండగా ఉంటాం'

ధర్మారం,మార్చి21: తమ పార్టీ సోషల్ మీడియా ప్రతినిధి సల్వాజీ మాధరావుకు అన్ని విధాలుగా అండగా ఉంటామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ తెలిపారు. ఇటీవల మాధవరావుపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసిన విషయం తెలిసిందే. చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మాధవరావును కోరుకంటి చందర్, దాసరి ఉష గురువారం పరామర్శించారు. కాంగ్రెస్ నాయకుల దాడిని ఖండించారు. మాధరావుకు పార్టీ తరపున అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఇక్కడ వారి వెంట పార్టి మండలాధ్యక్షుడు రామారి శ్రీధర్,నాయకులు మోకెనపల్లి రాజమ్ము,కాంపెల్లి అపర్ణ,కూరపాటి శ్రీనివాస్,దేవి నళినీకాంత్,దేవి వంశీకృష్ణ,దేవి రాజేందర్, ఆవుల శ్రీనివాస్, ఆవుల వేణు,బొల్లి శశిధర్, చిదుగు సంపత్, బైరి సురేశ్ ఉన్నారు.

కాంగ్రెస్ హామీలివ్వడమే తప్ప అమలు చేయదు

- **రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, మార్చి 21: కాంగ్రెస్ హామీలివ్వడమే తప్ప అమలు చేయదని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిఖని బీఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులైనా 420 హామీలను నెరవేర్చక ఆ పార్టీ తన నిజ స్వరూపాన్ని బయట పెట్టుకుందన్నారు. ప్రజలు కాంగ్రెస్ విధానాలను గమనిస్తున్నారని పేర్కొన్నారు. హామీలను అమలు చేయడం చేతగాక బీఆర్ఎస్ పథకాలనే కొనసాగిస్తూ వస్తుందన్నారు. కేసీఆర్ అమలు చేసిన పింఛన్లు, కల్యాణ లక్ష్మి చెక్కులనే ఇస్తున్నారని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పరాభవం తప్పదని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో రైతులు ఆనందంగా ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం పంట పొలాలకు నీరందక ఆందోళన చెందుతున్నారన్నారు. ఇక రామగుండంలో గత ప్రభుత్వంలో గ్రాంట్ అయిన నిధులతోనే అభివృద్ధి జరుగుతుందని, అందుకు సంతోషమని అన్నారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన

మాట్లాడుతున్న కోరుకంటి చందర్

మాట ప్రకారం రూ. 500 బోనస్‌తో వడ్లు కొనాలని కోరారు. మేడిపల్లి సెంటర్ రాజీవ్ రహదారికి సర్వీసు రోడ్డు మధ్యలో షాపులను ఏర్పర్చుకోవడానికి గతంలో అవకాశం కల్పించామని ఇప్పటి ఎమ్మెల్యే షాపులను కూల్చుతున్నారని డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు తెలిపారు. షాపులను కోల్పోతున్న వారికి వ్యాపారం జరిగే స్థలంలో స్థలం కేటాయించాని డిమాండ్ చేశారు. సమావేశంలో కార్పొరేటర్లు, నాయకులు కృష్ణవేణి, కుమ్మరి శ్రీనివాస్, రమణారెడ్డి, మురళీధర్‌రావు, మెతుకు దేవరాజ్, గాదం నందు, సత్యప్రసాద్, బొడ్డు రవీందర్, జాహిద్ పాషా, నూతి తిరుపతి, మొగిలి, పిల్లి రమేశ్, సంధ్యారెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై కొరడా

కోల్‌సిటీ, మార్చి 21: అక్రమ నిర్మాణాలపై రామగుండం బల్దియా కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ కొరడా ఝుళిపిస్తున్నారు. నాలుగు రోజులుగా నగర పాలక సంస్థ పరిధిలోని ఆయా డివిజన్లలో రోడ్డును ఆక్రమించి నిర్మించిన దుకాణాలను గుర్తించి ముందస్తుగా నోటీసులు జారీ చేస్తున్నారు. తర్వాత మోకా మీదకు వెళ్లి అక్రమ నిర్మాణాలను తొలగించే చర్యలకు ఉపక్రమిస్తున్నారు. గురువారం గోదావరిఖని లక్ష్మీనగర్‌లోని బుక్క దుకాణాలను తొలగింపజేశారు. టౌన్ ప్లానింగ్ విభాగం సిబ్బంది ప్రధాన చౌరస్తా నుంచి లక్ష్మీనగర్‌లోని వ్యాపార కూడళ్లు కలియ తిరుగుతూ అక్రమ నిర్మాణాలను గుర్తించి వాటిని తొలగించారు. లక్ష్మీనగర్ రీగల్ షూ మార్టు నుంచి ప్రధాన చౌరస్తా వరకు ప్రధాన రోడ్డు మీదకు ఆక్రమించి ఉన్న దుకాణాదారులకు హెచ్చరికలు జారీ చేశారు. రెండు రోజుల్లో కూల్చివేయనున్నట్లు తెలిపారు. స్థానిక ప్రధాన కూరగాయల మార్కెట్ ఎదురుగా పండ్ల దుకాణాలు కూడా రోడ్ల మీదకు వచ్చి ప్రధాన రోడ్డునే పూర్తిగా ఆక్రమించారని వచ్చిన ఫిర్యాదుల మేరకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. రెండు రోజుల్లో ఆ దుకాణాలను కూడా తొలగిస్తామని తెలిపారు. నగరంలోని మేదరిబస్తీ, మార్కండేయ కాలనీ, లక్ష్మీనగర్, కళ్యాణ్‌నగర్ తదితర ప్రాంతాల్లో నాలాలను పూర్తిగా ఆక్రమించి చేపట్టిన నిర్మాణాల విషయంలో కమిషనర్ ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు దృష్టి సారించారు.

ఆక్రమణలను కూల్చి వేస్తున్న సిబ్బంది

విధి నిర్వహణలో నిర్లక్ష్యం పనికిరాదు

పారిశుధ్య విభాగం సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం పనికి రాదని కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ అన్నారు. గురువారం ఉదయం పారిశుధ్య తనిఖీ అధికారులు, పారిశుధ్య వాహన డ్రైవర్లతో వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరించాలని అన్నారు. అనంతరం నగరంలో వివిధ చోట్ల జరుగుతున్న పారిశుధ్య పనులను పర్యవేక్షించారు.

అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

పరీక్ష కేంద్రం వద్ద సీపీ శ్రీనివాస్

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 21: పదో తరగతి పరీక్షలు జరిగే కేంద్రాల వద్ద పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని రామగుండం సీపీ శ్రీనివాస్ సూచించారు. పట్టణంలోని పదో తరగతి పరీక్షల కేంద్రాలను సీసీ గురువారం సందర్శించారు. ప్రభుత్వ బాలికల పాఠశాల, సేక్రెడ్ హార్ట్ హైస్కూల్‌లోని పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తును పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నందున సమీప ప్రాంతాల్లో ఎక్కువ మంది గుమిగూడవద్దని సూచించారు. ప్రశ్నపత్రాలు తీసుకువెళ్లడం, పరీక్ష పూర్తయ్యాక జవాబు పత్రాలను పోలీసు భద్రత మధ్య ఠాణాకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు. ఇక్కడ గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్, వన్‌టౌన్ సీఐ ఇంద్రాసేనరెడ్డి, తదితరులు ఉన్నారు.

మహిళల భద్రతకు ప్రాధాన్యం

మహిళల భద్రతకు రామగుండం కమిషనరేట్ షీ టీమ్స్ ప్రాధాన్యమిస్తున్నాయని పీఎం శ్రీనివాస్ తెలిపారు. మహిళలకు అండగా షీ టీమ్ తీసుకుంటున్న చర్యలను గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. మహిళలు ప్రయాణాల్లో, పని ప్రదేశాల్లో ఇతర చోట్ల ఎదురయ్యే వేధింపుల నుంచి రక్షణ కోసం షీ టీమ్స్ అందుబాటులో ఉంటున్నాయని పేర్కొన్నారు. బాధితులు నేరుగా షీ టీమ్‌కు ఫిర్యాదు చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. డయల్ 100, వాట్సప్, క్యూఆర్‌కోడ్ తదితర అనేక విధానాలతో ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. మహిళలను వేధించినా, వారితో అసభ్యంగా ప్రవర్తించినా, దూషించినా, వారి వీడియోలు మార్ఫింగ్ చేసినా, సోషల్ మీడియాలో పోస్టు చేసినా, తీవ్రమైన నేరంగా పరిగణించి అమలు చేస్తున్న శిక్షలను షీ టీమ్స్ విద్యా సంస్థల్లో అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటి వరకు 15మంది అమ్మాయిలు షీ టీమ్‌ను ఆశ్రయించగా వేధించిన వారిని పట్టుకున్నామని, కొంతమందిపై కేసులు నమోదు, మరి కొంతమందిని కౌన్సిలింగ్ చేసి బైండోవర్ చేసినట్లు వివరించారు. గత వారం పరీక్షల కేంద్రాల వద్ద మోటార్ సైకిల్‌పై ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ అమ్మాయిలని ఈవీటీజింగ్ చేస్తున్న 12మంది ఆకతాయిలను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామని, వారి నుంచి ఏడు మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఎవరైనా వేధింపులకు గురైనట్లయితే వెంటనే డయల్ 100, షీ టీమ్ నంబర్ 6303923700 ఫోన్ చేసి లేదా వాట్సాప్ ద్వారా సమాచారం ఇవ్వవచ్చని సీపీ తెలిపారు.

ఏప్రిల్ 30లోగా సీఎంఆర్ పూర్తి చేయాలి

పెద్దపల్లి, మార్చి21: వానకాలం సీఎంఆర్ రైస్ డెలివరీని ఏప్రిల్ 30లోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్‌లాల్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లాలోని రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారుల తో వానకాలం 2023-24 సీఎంఆర్ డెలివరీపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైస్ మిల్లర్లు గడువులోగా మిల్లింగ్ చేసి సీఎంఆర్ అప్పగించకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ ప్రేమ్‌కుమార్, జిల్లా మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

విద్యార్థినులకు అవగాహన

మంథని రూరల్, మార్చి 21: మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి సాధ్యమని మంథని ఎస్ఐ రాణివర్మ అన్నారు. ఎక్లాస్‌పూర్ ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన బాలికా సాధికారత కార్యక్రమంలో విద్యార్థినులకు డయల్ 100, పోక్సో చట్టం, షీటీం, హ్యాక్ ఐ, బాల్య వివాహాలు మొదలైన అంశాలపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారంపై గ్రామీణ ఆరోగ్య కార్యకర్త స్వప్న అవగాహన కల్పించారు. హెచ్ఎం జ్యోతి, టీచర్లు వరలక్ష్మి,జ్యోత్స్న, ప్రవంతి పాల్గొన్నారు.

ఎన్టీపీసీలో ఆర్ఈడీ పర్యటన

జ్యోతినగర్, మార్చి 21: ఎన్టీపీసీ సదరన్ రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రేమ్‌ప్రకాశ్ గురువారం రామగుండం ఎన్టీపీసీ, తెలంగాణ ప్రాజెక్టులో విస్తృతంగా పర్యటించారు. బుధవారం రాత్రి ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని వీఐపీ గెస్ట్‌హౌజ్‌కు చేరుకున్న ఆర్ఈడీ మరుసటి రోజు ఉదయం తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్టులోని స్టేజీ 1లో 800మెగావాట్ల రెండు యూనిట్లు ఇటీవల ఉత్పత్తి దశలోకి రాగా, ప్రధాని నరేంద్ర మోదీ యూనిట్లను జాతికి అంకితం చేసిన విషయం తెలిసిందే. ఆర్ఈడీ కంట్రోల్ గది సందర్శనతో విద్యుదుత్పత్తిని పరిశీలించారు. అలాగే ఎఫ్‌జీడీ ఏరియాలో పర్యటించిన ఆర్ఈడీ అనంతరం మధ్యాహ్నం 2600మెగావాట్ల రామగుండం ఎన్టీపీసీని సందర్శించారు. సాయంత్రం ఎన్టీపీసీ పరిపాలన భవనంలో ప్రాజెక్టుల పురోగతి, విద్యుదుత్పత్తిపై ఉన్నతాధికారులతో సమీక్ష జరిపారు. అనంతరం కార్మిక సంఘాల నాయకులతో ఇంటరాక్షన్ సమావేశంలో పాల్గొన్నారు. శుక్రవారం 100మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంటును సందర్శించనున్నారు. ఇక్కడ ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేధార్ రంజన్‌పాండు, జీఎంలు, ఉన్నతాధికారులు ఉన్నారు.

ఆన్‌లైన్ విధానంపై అవగాహన

యైటింక్లయిన్ కాలనీ/రామగిరి, మార్చి 21 : సింగరేణిలో ఉద్యోగుల ఆరోగ్య, శిక్షణ వివరాలపై వివిధ విభాగాల ఉద్యోగులకు మెడికల్, శిక్షణ వివరాలను అన్‌లైన్ నమోదు విధానంపై అవగాహన కల్పించారు. గురువారం జీఎం కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హలులో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో డీజీఎం(ఐటీ) హరిశంకర్, ఎస్‌వోటు జీఎం బచ్చ రవీందర్ ఐఎస్ఈ, పీఎంఈ, వీటీసీ శిక్షణ వివరాలను అన్‌లైన్‌లో నమోదు చేసే విధానాన్ని పవర్ పాయింట్ ద్వారా క్లుప్తంగా వివరించారు. గతంలో మాదిరిగానే ఇకపై వివరాలను, ఉద్యోగుల వివరాలు అన్‌లైన్‌లో పొందుపరచాలని సూచించారు. కార్యక్రమం లో డీజీఎం (ప) జీ. రాజేంద్రప్రసాద్, డాక్టర్ మహిపాల్, వీటీసీ మేనేజర్ శ్రీరంగారెడ్డి, మేనేజర్ నారాయణ, సీనియర్ ఐటీ ప్రోగామర్ రేష్మా, సివిల్ ఈఈ ప్రతాపగిరి రాజు, సంక్షేమాధికారులు సురేందర్, ఓంకారిబాబు, సేఫ్టీ అధికారి వెంకటరమణ, పీఎం ముప్పిడి రవీందర్‌రెడ్డి, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఎంవీటీసీ మేనేజర్ మల్లన్న, సేఫ్టీ అధికారులు ఆసిఫ్, యాసిన్, రవీందర్, ఐటీ అధికారులు రాజేశ్వరి, నాగ దీప, రిష్మ, డీవైపీఎంలు సునీల్ ప్రసాద్, హరీశ్, సీనియర్ పీవోలు రాజేశం, మురళి, రవిచంద్ర, సంక్షేమ అధికారి సాయికృష్ణతోపాటు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మరణించినా మరో ఇద్దరికి కంటి వెలుగు

కోల్‌సిటీ, మార్చి 21: గోదావరిఖనికి చెందిన మంజుల (55) నాలుగు నెలల క్రితం కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. ఆమెను కోల్పోయిన పుట్టెడు దుఃఖంలో ఉండి కూడా కుటుంబ సభ్యులు నేత్రదానానికి ముందుకు వచ్చారు. సదాశయ ఫౌండేషన్ సభ్యులకు సమాచారం ఇవ్వగా, ఫౌండేషన్ ప్రతినిధులు కేఎస్ వాసు, లింగమూర్తి టెక్నీషియన్ లక్ష్మణ్ సాయంతో నేత్రాలు సేకరించారు. అనంతరం ఎల్‌వీ ప్రసాద్ ఐ బ్యాంక్‌కు తరలించారు. మంజుల నేత్రాలను దానం చేసిన కుటుంబ సభ్యులను ఫౌండేషన్ సభ్యులు శ్రవణ్‌కుమార్, భీష్మాచారి, రామకృష్ణ, నూక రమేశ్ చంద్రమౌళి, రాజమొగిలి, రాజిరెడ్డి, కవిత, అన్నపూర్ణ, శారద, శశికళ, తానిపర్తి విజయలక్ష్మి తదితరులు అభినందించారు.

ప్రతి జీపీలో 150 మందికి ఉపాధి

రామగిరి, మార్చి 21: జిల్లాలోని ప్రతి పంచాయతీలో 150 మంది కూలీలకు ఉపాధి కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని డీఆర్‌డీఏ పీడీ రవీందర్ రాథోడ్ తెలిపారు. రామగిరి ఖిల్లాలో ఉపాధి హామీ పనులను గురువారం ఆయన పరిశీలించారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు కొనసాగుతున్నాయన్నారు. ఇక్కడ ఏపీడీ సత్యనారాయణ, టెక్నికల్ అసిస్టెంట్లు మల్కా అఖిల, లింగాల సుప్రియ, సందెవేన జ్యోతి పాల్గొన్నారు.

సుదర్శన హోమం

యైటింక్లయిన్ కాలనీ, మార్చి 21 :శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం సుదర్శన హోమం నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్)ఎన్‌వీకే శ్రీనివాస్-కళ్యాణి దంపతులు, ఏరియా జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ-మాలతి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ స్వామి ఆశీస్సులు ఉద్యోగులపై నిండుగా ఉండి సింగరేణి సంస్థ మంచి ఉత్పత్తి, ఉత్పాదకత సాధించి ఉద్యోగులందరు సుభిక్షంగా ఉండాలని ఆ స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎస్‌వోటు జీఎం బచ్చ రవీందర్, సివిల్ డీజీఎం ధనుంజయ్, ఇంజనీర్ చంద్రశేఖర్, జేఈ రాధాకృష్ణ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పన్నులు వసూలు చేయాలి

పెద్దపల్లిరూరల్, మార్చి 21: జిల్లా వ్యాప్తంగా ఇంటి పన్ను బకాయిలను ఈనెల 26లోగా 100 శాతం వసూలయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత సూచించారు. పెద్దపల్లి ఎంపీడీవో కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం పెద్దపల్లి, కమాన్‌పూర్ మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు, కార్యదర్శులతో ఇంటి పన్నుల వసూలు, సౌకర్యాల కల్పనపై సమావేశం నిర్వహించారు. ఇక్కడ ఎంపీడీవో గుణ్ణాల శ్రీనివాస్‌గౌడ్, ఎంపీవోలు సుదర్శన్, శేషయ్యసూరి ఉన్నారు.

మంథనిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

మంథని, మార్చి 21: మంథని మున్సిపాలిటీని పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లో మంత్రి శ్రీధర్‌బాబును మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమా సురేశ్ రెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు గురువారం కలిసి సన్మానించారు. నూతన పాలక వర్గానికి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్‌కు రెండు రోజుల ముందే పట్టణ అభివృద్ధికి రూ.22కోట్లు విడుదల చేయించినట్లు మంత్రి తెలిపారు. పెద్దపల్లి మాజీ ఎంపీ డాక్టర్ సుగుణకుమారి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

నివాళులర్పించి మంత్రి

జ్యోతినగర్(రామగుండం),మార్చి 21: రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సోదరుడు శైలేందర్ ప్రథమ వర్ధంతి గురువారం నిర్వహించగా రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హాజరయ్యారు. శైలేందర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, పెద్దపల్లి ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణరావు, మేయర్ డాక్టర్ అనిల్‌కుమార్, పలువురు కార్పొరేటర్లు నివాళులర్పించారు.

పరామర్శ

కోల్‌సిటీ, మార్చి 21: రామగుండం 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని ప్రకాశ్ కుటుంబ సభ్యులను మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించారు. ప్రకాశ్ తల్లి కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని అతని ఇ